17 వ వసంతంలోకి

# సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

ఆదివారం 28 జనవరి 2024

పేజీలు : 11



గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్‌లో శనివారం నాడు నిర్వహించిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, కేంద్ర పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. – రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్.

## పసి చేతులకు....

# పని సంకెళ్లు....!

- ఆగమవుతున్న బాల్యం
- ఇటుక బట్టీలు, కార్ఖానాలలో బాలలు
- అక్షరాలు నేర్వని పసివాళ్లు
- తల్లిదండ్రులతో పాటే పనుల్లోకి
- ఆర్థిక ఇబ్బందులే అసలు కారణం
- చట్టాలు ఉన్నా అమలు చేసే అధికారులు కరువు

పలక, బలపం పట్టాల్సిన చిట్టి చేతులు బట్టీల్లో మట్టి పిసుకుతూ ఇటుకలను పడుతున్నాయి. ఖార్ఖానాలలో స్పానర్లు పడుతూ బతుకులకు రిపేర్లు చేసుకుంటున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించుకోలేక పోవడం మనందరికీ సిగ్గుచేటే. ప్రభుత్వం పలు చట్టాలు తీసుకువచ్చి మార్పు తీసుకువస్తోంది. బాల కార్మిక వ్యవస్థ పూర్తిగా రూపు మాసిపోలేదన్న దానికి నిదర్శనంగా నిలుస్తోంది. అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుని పసి వయస్సులో చదువుకు దూరమై పనులు చేస్తున్న బాలలను గుర్తించి వారి జీవితాల్లో వెలుగులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది



3 లో

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 27) :

## రాష్ట్రాన్ని సామాజిక వ్యాపారుల

# రాజధానిగా మారుస్తాం

కీసర బాలవికాస సెంటర్‌లో సోషల్ స్టార్టప్ సమ్మిట్ ఇంపల్స్‌ను ప్రారంభించిన ఐటి మంత్రి శ్రీధర్ బాబు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి, 27): రాష్ట్రాన్ని ఏడాదిలోగా సామాజిక వ్యాపారుల రాజధానిగా మారుస్తామని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా కీసర లోని బాల వికాస్ సెంటర్ ఫర్ రెస్పాన్సిబిలిటీ బిజినెస్ ఆద్వర్యంలో సోషల్ ఎంటర్ ప్రెన్యూవర్‌షిప్‌ను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ఇన్నోవేషన్ సెల్ – సామాజిక వ్యాపార సమ్మిట్ ఇంపల్స్– 2024 ను ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సదస్సులో దేశ వ్యాప్తంగా సుమారు 500 మంది సామాజిక వ్యాపార వేత్తలు, ఇంపాక్ట్ ఇన్వెస్టర్లు, పలు వ్యాపార రంగ నిపుణులు పాల్గొన్నారు. ఈ సదస్సులో 60కి పైగా సామాజిక వ్యవస్థాపకులు తమ సామాజిక వ్యాపార ఉత్పత్తులను సోషల్ స్టార్టప్ ఎక్స్ పో లో ఆవిష్కృతం చేశారు. మిగతా 3లో

## ప్రభుత్వ భూముల పర్యవేక్షణ

# నిరంతరం జరగాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 27) : ప్రభుత్వ భూముల పరిరక్షణ, వాటిని కాపాడే విషయంలో నిరంతర పర్యవేక్షణ జరగాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పెండింగ్‌లో ఉన్న 6, 7, 8 దరఖాస్తులపై కలెక్టర్ సంబంధిత తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ భూముల పర్యవేక్షణ నిరంతరాయంగా జరగాలని, ఖబ్జాదారుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఖాళీ ప్రభుత్వ భూములను గుర్తించి సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు. అదే విధంగా రానున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తుది ఓటరు జాబితా రూపొందించుటకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించి ఈ నెలాఖరు వరకు పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలని తహశీల్దార్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి,పలువురు తహశీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటర్ లిస్ట్ రూపొందిస్తాం

- పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 27) : త్వరలో రానున్న పార్లమెంటు ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శనివారం నాడు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాల సముదాయ భవనంలోని కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం, తదితర అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ... తుది ఓటరు జాబితాను ఫిబ్రవరి 8 తేదీన ప్రకటించనున్న సందర్భంగా అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులు... అన్నింటిని ఈ నెల చివరి వరకు పూర్తిచేసి పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందిస్తామని తెలిపారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించడం జరిగిందని తెలిపారు. సమ్మర్ స్పెషల్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22 వరకు వచ్చిన దరఖాస్తులు అన్నింటిని ఈ నెల చివరి వరకు పరిష్కరించి, స్పష్టమైన ఓటర్ జాబితా రూపొందించనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ప్రతిమా సింగ్, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్ళు

**- మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం, కలిసి పనిచేద్దాం - ప్రగతి సాధిద్దాం - నందిగామ మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 27): అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్ళుఅని, విబేధాలు, బేషజాలు, పక్కనపెట్టి పార్టీలకతీతంగా కలిసి పనిచేసి ప్రగతికి బాటలు వేద్దామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. నందిగామ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపిపి ప్రియాంక శివశంకర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళుగా భావించాలని ప్రజా ప్రతినిధులకు , అధికారులకు సూచించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను మాటలతో కాకుండా చేతల్లో నిరూపించినప్పుడే నిజమైన నాయకులుగా గుర్తింపు పొందుతారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేస్తుందని, నైతిక విలువలు, రాజకీయ విలువలు పెంపొందించే విధంగా ప్రజాప్రతినిధులంతా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రియాంక శివశంకర్‌గౌడ్ వినతిమేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనానికి త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టేందుకు శ్రీకారం చుడుతామన్నారు. నిధులు ఇచ్చే బాధ్యత నాది ప్రజా ప్రతినిధులు కట్టించుకునే బాధ్యతను స్వీకరించాలని ఆయన కోరారు. అదే విధంగా నందిగామ నుండి నర్సప్పగూడకు చేపట్టనున్న బీటి డబుల్ రోడ్డుకు పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులు, అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి వైస్ చైర్మన్ ఈట గణేష్, వైస్ ఎంపిపి మంజుల, ఎంపిడిఓ బాల్ రెడ్డి, తాహసిల్దార్ అయ్యప్ప, ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమారస్వామి గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, కాట్నా లత, రమావత్ రాజు నాయక్, ఎన్కిరాల కళమ్మ, కో ఆప్షన్ సభ్యుడు ఎండి బేగ్, సర్పంచ్‌లు బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్, పాండురంగారెడ్డి, నర్సింహులు, చిందం రాములమ్మ, ఏపిఓ కృష్ణారెడ్డి, ఎంఈఓ కృష్ణారెడ్డి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తరలించే వారిపై చర్యలు తీసుకోవాలి

**మండల సర్వసభ సమవేశంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 27): రైతులు మట్టిని అమ్మితే వారి భూములను పివోటి కింద భూములను స్వాధీనం చేసుకోవాలని తహశీల్దార్‌కు ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సూచించారు. శనివారం మహేశ్వరం మండల సమావేశ మందిరంలో ఎంపీపీ సునితాఆంధ్యానాయక్ అధ్యక్షతన సర్వసభ సమావేశం ఏర్పాటుచేశారు. తుమ్మాలూర్ ఎంపీటీసీ మద్ది రాంరెడ్డి తుమ్మలుర్‌లో అక్రమంగా మట్టి తరలిస్తున్న ప్రశ్నించగా ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కల్పించుకోని తుమ్మలుర్‌తో పాటు మండలంలో ఎక్కడైన మట్టి తరలించే వారిపైన కేసులతో పాటు రైతుల దగ్గర నుండి భూమిని స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. రైతులు వ్యవసాయం చేసుకోవడానికి భూములను ఇవ్వడం జరిగిందని మట్టి అమ్ముకోవడం కోసం కాదని అన్నారు. మహేశ్వరంలో డంఫింగ్ యార్డుకు ఇంత వరకు స్థలం కేటాయించ కపోవడంతో చెత్త ఎక్కడ వేయాలని మహేశ్వరం ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్ అడగగా త్వరలో స్థలం కేటాయించి పూర్తి చేస్తామని అధికారులు సమాధానం ఇచ్చారు. పాడి పశువులకు గడ్డి కోసం యంత్రలకు మీటర్లు ఎందుకని సభ్యుల ప్రశ్నించగా వ్యవసాయానికి ఉచిత కరేంట్ ఇస్తున్నారని యాంత్రలకు ఇవ్వడం లేదని విద్యుత్ ఇంచార్జీ ఏఈ రమేష్ గౌడ్ తెలిపారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపును నడుపుతున్నారని ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ఎంపీటీసీ హన్మగళ్ల చంద్రయ్య సభ దృషికి తెగా ఎక్సైజ్ ఎస్ ఐ గత మూడు నెలల నుండి 50 కేసులను న మోదు చేశామని బెల్టు షాపుపై కరిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామ పంచాయితీల్లో కార్మిక సిబ్బంది తక్కువగా ఉన్నందున్న తడిచెత్త పొడి చెత్త వేరు చేక పోతున్నారని సర్పంచ్ మాసారం చంద్రయ్య, ఎంపీటీసీ సభ్యులు కుండె వెంకటేష్‌లు అడగగా డివల్ పివో అదనంగా కార్మికులను నియమించుకోని రోజువారిగా కూలీ ఇవ్వాలని తెలిపారు. గ్రామల్లోకి బస్సులు రావడంలేదని సభ్యులు అందోళన చేయాగా డిపో మేనేజర్ బస్సులు గ్రామల్లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, పాండు యాదవ్ ఎంపీటీసీలు పోతర్ల సుదర్శన్, కుండె వెంకటేష్, హన్మగళ్ల చంద్రయ్య, మద్ది రాంరెడ్డి, అనితాశ్రీనివాస్, సర్పంచ్ శ్లీవారెడ్డి, కాసుల సురేష్ ,బస్వా శ్రీశైలంగౌడ్, శంకర్, రఘుపతి, మద్ది సురేఖ కరుణాకర్‌రెడ్డి , శివిరాజునాయక్, మేఘవత్ రాజునాయక్, మోతీలాల్, కంది అరుణ రమేష్.సాలీవీరా నాయక్, లావణ్య లింగం, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో ఎమ్మెల్యే వీర్లపల్లికి ఘన స్వాగతం

**పూల వర్షం కురిపించిన బాల్యమిత్రులు, పూర్వ విద్యార్థులు**





నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 27): చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్చుకొన్న నందిగామ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు 38 సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారిగావిచ్చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు 1986 స్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ఎమ్మెల్యే బాల్యమిత్రులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. తమ చిన్ననాటి స్నేహితుడు శాసనసభ్యులుగా ఎదిగి పాఠశాలలో అడుగిడగానే పూర్వ విద్యార్థులు ప్రధాన ద్వారం నుండి గ్రీన్ కార్పెట్ వేసి విద్యార్థులు, బాల్యమిత్రులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతించారు. అనంతరం పాఠశాలలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో తనకు విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాలకు శాసనసభ్యుడి హోదాతో రావడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. తాను క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం చేసి ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదగడానికి కారణమైన నందిగామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే తొలిసారిగా పాఠశాలకు రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ బాల్యమిత్రులు, పూర్వవిద్యార్థులు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి ప్రియాంక శివ శంకర్‌గౌడ్, వైస్ ఎంపిపి మంజుల తులసిరామ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నరసింహులు, మండల కాంగ్రెస్ ఇంచార్జ్ బాల్ రెడ్డి, ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ, చంద్రపాల్‌రెడ్డి , దేపల్లె కుమార్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు సుధాకరాచారితో పాటు ఎమ్మెల్యేను స్వాగతించిన వారిలో పూర్వ విద్యార్థులు విట్టల్ గౌడ్, గడ్డమీది యాదయ్య, ధార యాదయ్య, ఎస్. వెంకట్‌రెడ్డి, అబ్దుల్ గని, మదన్ మోహన్, లింగారెడ్డి, వినయ్ కుమార్, మల్లారెడ్డి, హనుమంతు, జనార్ధన్‌రెడ్డి, జంగయ్యగౌడ్, ఆర్.అంజయ్య, చిందం నర్సింహులు తదితరులున్నారు.

## బాబా సాహెబ్ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని వినతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 27): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ శనివారం స్థానిక అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పంచాయతి కార్యదర్శి గడ్డం రవికుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంతో జాతికి దిశానిర్ధేశం చేసి అట్టడుగువర్గాలకు ఆరాధ్యులుగా మారిన అంబేద్కర్ విగ్రహాలు దేశవ్యాప్తంగా వాడ వాడల్లో నెలకొల్పడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో తమ సుద్ధపల్లి గ్రామంలో కూడ బాబా సాహెబ్ విగ్రహాన్ని ఏర్పాటుచేయాలన్న సంకల్పంతో యువకులందరం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తమ వినతిపై పంచాయతి కార్యదర్శి రవికుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వివరించారు. వినతిపత్రం అందజేసినవారిలో ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్‌లు గ్యార వెంకటయ్య, గ్యార యాదయ్య, ఎస్ఎంసి మాజీ చైర్మన్ గ్యార శంకరయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జి.అనిల్‌కుమార్, జి.శ్రీకాంత్, ఏర్పుల రాజు, ఏర్పుల యాదయ్య, గ్యార అంజయ్య, ముదిగొండ సాయికుమార్, గ్యార అంజయ్య, చంద్రయ్య, మహేష్, రాజేష్ , అంజయ్య, వినోద్‌కుమార్, ప్రశాంత్, విజయకుమార్,అంజయ్య, కృష్ణయ్య, బీరెల్లి రామస్వామి, ఏర్పుల అంజయ్య, గ్యార సుమంత్,అంజయ్య, నారపాక కిరణ్, గ్యార ఈదయ్య, రాకేష్, శ్రీశైలం, ఏర్పుల శివ, ఏర్పుల అర్పన్‌కుమార్, ఎర్పుల ప్రశాంత్, అశోక్, గ్యార శ్రీను,సైదయ్య, గొట్టే మహేష్, గ్యార అంజయ్య తదితరులున్నారు.

## ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

**▸▸ మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు తెలియజేయాలి**

**▸▸ యాచారం మండల కేంద్రంలో కరపత్రాల పంపిణీ**

**▸▸ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన ▸▸ ప్రజా సఘాల నాయకులు.. బి మధుసూదన్ రెడ్డి. పెరుమండ్ల అంజయ్య**



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 27): బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు డి మధుసూదన్ రెడ్డి. పెరుమళ్ళ అంజయ్య. పెండ్యాల బ్రహ్మయ్య. తావ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అనంతరం యాచారం మండల కేంద్రంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నేతలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేసిన విధానాలను ఇంటింటికి కరపత్రాలను పంచి ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతంగం కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని నేతలు విమర్శించారు. భారత్ వెలిగిపోతుంది. అచ్చా దిన్ అయోగ విశ్వగురు ఆత్మ నిర్భార్ అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలను మోసం చేయడంలో మోడీ పై మండిపడ్డారు. కార్మిక వర్గాలకు వేతనాలు పెంచాలని నేతలు డిమాండ్ చేశారు. గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీమన్నారాయణ. సర్పంచ్ మండల బాషయ్య. అమీర్పేట్ మల్లేష్ మస్కు అరుణ. ఎం జంగయ్య డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఏ జంగయ్య. చందు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులంతా సహకరించాలి

**- మాడ్గుల విద్యుత్‌శాఖ ఏ.ఇ. శ్రీనివాసరావు**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 27): మాడ్గుల మండలంలోని 7 విద్యుత్ ఉపకేంద్రాలకు గాను 6 సబ్‌స్టేషన్ల పరిధిలో ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1-30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని మాడ్గుల మండల విద్యుత్‌శాఖ ఏ.ఇ శ్రీనివాసరావు తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలు, తాండాలకు ఏర్పాటుచేసిన విద్యుత్ లైన్ల కింద అపాయకరంగా మారిన చెట్లను తొలగించడం జరుగుతున్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన వివరించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి మండలంలోని అన్ని గ్రామాల విద్యుత్ వ్యవసాయ, గృహ వినియోగదారులంతా సహకరించాలని ఏ.ఇ కోరారు. ఈ మేరకు ఏ.ఇ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# పసి చేతులకు.... పని సంకెళ్లు....!





- ఆగమవుతున్న బాల్యం
- ఇటుక బట్టీలు, ఖార్ఖానాలలో బాలలు
- అక్షరాలు నేర్వని పసివాళ్లు
- తల్లిదండ్రులతో పాటే పనుల్లోకి
- ఆర్థిక ఇబ్బందులే అసలు కారణం
- చట్టాలు ఉన్నా అమలు చేసే అధికారులు కరువు

మేడ్చల్, మేజర్‌న్యూస్(జనవరి27): బాలకార్మికులు అనే ‘పదం రోజువారి, నిరంతర శ్రామికులుగా పనిచేసే బాలలను సూచిస్తోంది. నిర్దిష్ట వయస్సులోపల ఉన్న బాలలను పనిలోకి తీసుకోవడానికి యజమానులకు అనుమతి లేదు. కనీస వయస్సు అనేది దేశం, పనిని బట్టి మారుతుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ 1973లో చేసిన కనీస వయస్సు ఒప్పందాన్ని దేశాలు ఆమోదించి 14-16 ఏండ్ల మధ్య కనీస వయసు పరిమితిని విధించాయి. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. ఇటుకబట్టీల్లో చిన్నారుల బాల్యం బుగ్గిపాలవుతోంది. పలకా, బలపం చేతబట్టి అక్షరాలు దిద్దాల్సిన బాల్యం నల్లమట్టిని ఇటుకలుగా చేసే పనిలో మగ్గిపోతోంది. విద్య ద్వారా ఉత్తమ భవిష్యత్ను అందుకోవాలని వారు ఆశించినా, ఆర్థికస్థితిగతులలో కూరుకుపోయి బడికి దూరమైపోతున్నారు. బతుకు భారాన్ని అతి పిన్న వయస్సులోనే మోయాల్సిన పరిస్థితి నెలకొంది. వారికి భవిష్యత్ అంటే ఏ పూటకాపూట కడుపు నింపుకోవటమే. పాఠశాలకు వెళ్లాల్సిన బాల, బాలికలు బట్టీల్లో బాల కార్మికులుగా అవతరిస్తున్నారు. అక్షరాలు దిద్దాల్సిన చిట్టిచేతులు తట్టా, పార పట్టి ఇటుకలు తయారు చేయాల్సిన దుస్థితి దాపురించింది. మట్టి పనుల్లో పండంటి బాల్యం నిత్యం చితికిపోతోంది. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం అనేక చట్టాలు చేసినప్పటికీ అవి సక్రమంగా అమలు కాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఎంతో మంది చిన్నారులు తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాల్సిన తరుణంలో వారి బాల్యాన్ని బుగ్గిపాలు చేసుకుంటూ బట్టీల్లో బాల కార్మికులు గానే మిగిలిపోతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారుల్లో ఏమాత్రమూ కదలికలు లేకపోవడం గమనార్హం.. మండలంలో పదుల సంఖ్యలో ఇటుక బట్టీలున్నాయి. ఇటుకలను తయారు చేసేందుకు ప్రధానంగా స్థానిక గిరిజనులతో పాటు ఒరిస్సా, కర్నాటక, మహారాష్ట్ర నుంచి వలస కూలీలు అధికంగా వచ్చి వీటిలో పనులు నిర్వహిస్తారు. వీరి పిల్లలు కూడా బట్టీల్లోనే మగ్గుతూ బాల్యాన్ని బుగ్గిచేసుకుంటున్నారు. పైగా, ఇటుక బట్టీలు జనావాసాలకు దూరంగా ఉండటంతో ఇక్కడి పిల్లలకు పాఠశాలలు అందుబాటులో లేక, చదువు వారికి అందని ద్రాక్షగానే మారింది. దీంతో తప్పని పరిస్థితుల్లో తమ కుటుంబ సభ్యులకు పనిలో ఆసరాగా ఉంటున్నారు. చిన్నారుల భవితవ్యం చితికిపోతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. దీంతో యజమానులు సైతం ఆ చిన్నారులను బాలకార్మికులుగా మార్చి దర్జాగా పనులు చేయించుకుంటున్నారు. బట్టీల వద్దకు బడిని తీసుకొస్తామని గొప్పలు చెప్పిన అధికారులు ఆచరణలో పెట్టడంలేదు. ఇటుక బట్టీల్లో చిన్నారుల బాల్యం బలైపోతోంది. బాలకార్మికుల చట్టాలను కఠినంగా అమలుచేసి, చిన్నారులను బాలకార్మికుల నుంచి విముక్తి కలిగించాల్సిన అవసరం ఉంది. బట్టీల యజమానులకు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, బాలబాలికల తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**కార్ఖానాల్లో కూలీలుగా....:**

మండలంలోని స్వీట్ షాపుల్లో, బేకరిల్లో, ఆటో మొబైల్ రిపేర్ దుకాణాలతో పాటు పలు మరమ్మతుల షాపుల్లో పనులు చేసున్నారు. వీటిలో పనిచేసేవారికి సంవత్సరానికి జీతం మాట్లాడుకుని పనుల్లో పెట్టుకుంటున్నారు. అలాగే మన మండలంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ఆర్థిక ఇబ్బందుల కారణంగా గ్రామీణ ప్రాంతల నుంచి, తండాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను ఇండ్లల్లో, హెూటలల్లో తదితర చోట్ల వివిధ పనుల కోసం కుదురుస్తున్నారు. రైల్వేస్టేషన్లో, రహదారిలో చెత్త కాగితాలు సేకరించడం, ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నవారిలో 18 ఏండ్లలోపు ఉన్న చిన్నారులు అధికంగా ఉన్నారు. ఏండ్లుగా మారని పరిస్థితిని ఇప్పటికైనా మార్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలకు నడుంబిగించింది. అందులో భాగంగా ఆపరేషన్ ముస్కాన్ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్పెషల్ డ్రైవ్లను నిర్వహిస్తోంది. మండలంలో కూడా పోలీసుల ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన సమయంలో గతంలో పలువురు బాల కార్మికులు విముక్తి పొందారు. అమలుకాని విద్యాహక్కు చట్టంతో గిరిజనులతో పాటు ఒరిస్సా, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి ఇటుక బట్టీల్లో పని చేసేందుకు వస్తున్న వారిలో తల్లిదండ్రులతో పాటు దాదాపు 10 నుంచి 17 ఏళ్ల వయస్సు ఉన్న వారే ఎక్కువగా ఉంటున్నారు. వీరిని సీజనల్ వారీగా ఏజెంట్ సహకారంతో ఇటుక బట్టీల యజమానులు పనుల్లో పెట్టు కుంటున్నారు. మండలంలో ఇటుకబట్టీల వద్ద పనులకు 6 సంవత్సరాల చిన్నారులను సైతం పనుల్లో పెట్టుకున్నారు. ఇంత జరుగుతున్నా విద్యాహక్కు చట్టం అమలుకావడం లేదు. ఏళ్లు గడుస్తున్నాయి.. కోట్ల రూపాయల నిధులు కరుగుతున్నాయి.. విద్యాభివద్ధికి అంత చేస్తున్నాం.. ఇంత చేస్తున్నాం.. అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ పెద్దలు బడిబయట పిల్లలను బడి గడప తొక్కించలేకపోతున్నారు. బడిబయట పిల్లలు లేరని తప్పుడు లెక్కలుచూపడం... మండల విద్యాధికారి పూర్తిస్థాయి పర్యవేక్షణ కరువైందని సాకు చెబుతుండటం పరిపాటిగా మారింది. ఐదేళ్లు నుంచి 14 ఏళ్లలోపు ఉన్న బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం విద్యాహక్కు చట్టం ప్రధాన ఉద్దేశం. ఈ వయసు బాల బాలికలు ఎక్కడ, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా.. వారికి ఉచితంగా దుస్తులు, భోజనం, పుస్తకాలు అందించాలి. వైద్యం, ఇతర సౌకర్యాలు కల్పించి వారికి విద్యాబుద్ధులు నేర్పించాలి. ఇందు కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను రూ పొందించినా అవి అమలులో నిస్తేజంగా మారాయి.





## రాష్ట్రాన్ని సామాజిక వ్యాపారుల రాజధానిగా మారుస్తాం

*మొదటిపేజీ తరువాయి...*

ఈ సందర్భంగా మినిష్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా 7000 గ్రామాల్లో అనేక సామాజిక కార్యక్రమాలతో సేవలందిస్తున్న బాలవికాసను అభినందించారు. అలాగే, హైటెక్ సిటీలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ నూతన హంగులతో వ్యాపారాలను ప్రోత్సాహించడం ఒక వంతైతే, సమాజంలో సమస్యలను రూపు మాపడానికి అట్టడుగు గ్రామీణ ప్రాంతాల ఆలోచనలకు పదును పెడుతూ, వారి ఆలోచనల ద్వారా సమాజంలో పది మందికి ఉపయోగపడే వేదికను రూపొందించడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆలోచించి, సామాజిక సంక్షేమాన్ని పెంపొందించడంలో కోటీశ్వరులు కావాలని కోరుకుంటున్నామనని, అయితే, సమాజాభివృద్ధికి కట్టుబడి, రాష్ట్ర మంత్రిగా ఇలాంటి సామాజిక దృక్పతంతో చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వచ్చే నూతన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని, అందులో భాగంగానే ఈ రోజు టి -హాబ్ తో బాలవికాస్ ఒప్పందం కూడా కుదుర్చుకున్నాయన్నారు. రాష్ట్రంలో సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సాహించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఇందుకు సంభందించి ప్రభుత్వం త్వరలో కొత్త ఎం.ఎస్.ఎం.ఇ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దా దీనితో సామాజిక వ్యాపారన్ని మరింత




ప్రోత్సాహంచే విధంగా దృష్టి సారిస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రానున్న ఏడాదిలో తెలంగాణను సామాజిక పారిశ్రామికవేత్తల రాజధానిగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి మాట్లాడుతూ, బాలవికాస 45 సంవత్సరాలుగా చేస్తున్న వివిధ కార్యక్రమాల గూర్చి వివరించారు. నూతన ఆవిష్కరణలు ఆదాయాన్ని సమకూర్చేకంటే సమాజంలోని సమస్యలను తీర్చే విధంగా ఉండాలన్నారు. పెరుగుతున్న జనాభాకు అందరికీ ఉద్యోగ అవకాశలు కల్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదని, ఇన్నోవేషన్ ఇలాంటి ఆలోచనలతో ఉన్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తే కొంత మందికి ఉపాధితో పాటు, సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. అట్టడుగు గ్రామీణ ప్రాంత సవాళ్లను ఎదుర్కొనేందుకు, సమస్యలకు పరిష్కార మార్గాలు వెతికే విధంగా టి - హబ్, బాల వికాస సామాజిక ఆవిష్కరణలు, పొదుపు ఆవిష్కరణ, గ్రామీణ ఆవిష్కరణ లపై కలిసి పనిచేయడానికి ఐ.టి మంత్రి సమక్షంలో అవగాహణ ఒప్పందంపై సంతకం చేశాయన్నారు.అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఇంపాక్ట్ ఇన్వెస్టర్లు, ఇంక్యుబేటర్లు, మెంటార్‌లతో సహా సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఔత్సాహికులు రోజంతా వివిధ ప్యానెల్ చర్చలు జరిపారు. ఇంటరాక్టివ్ వర్క్‌షాప్ లలో ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మైనింగ్ కార్మికుల కోసం భద్రతా పరికరాలు, డిజిటల్ అక్షరాస్యతను మెరుగుపరచడం, పిల్లలలో సామాజిక భావోద్వేగ మేధస్సును మెరుగుపరిచే విద్యా ఆవిష్కరణలు, వైకల్యాలున్న వ్యక్తుల కోసం సహాయక పరికరాలు, కదలలేని స్థితిలో ఉన్నవారికి ఆరోగ్య పరిస్థితులు చూసే పరికరాలు, స్థిరమైన సామాజిక మార్పుకు దోహదపడే అనేక ఆవిష్కరణలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో బాలవికాస వ్యవస్థాపకురాలు బాల తెరిస్సా జింగ్రాస్, అరవింద్ ఐ కేర్ సిస్టం డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్ ప్రజ్ఞా, బీవీరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఛైర్మెన్ విష్ణు రాజు,మేడ్చల్ జిల్లా పరిషత్ ఛైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, సి.ఎస్.ఆర్.బి డైరెక్టర్ రాహుల్ భరద్వాజ్, పి.డి.టి.సి డైరెక్టర్ సునీ తా రెడ్డి, బాలవికాస మేనేజర్లు లతా, ప్రతాప్ రెడ్డి, మంజుల, శివరాం, ముస్కె బాల్ రెడ్డి, విజేందర్ మధుసూదన్ రెడ్డి, టీ.పీ.సీ.సీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, అధికారులు, బాలవికాస సిబ్బంది పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 27): గ్రామపంచాయతీ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల రూపకల్పన సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి అన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని ఆయన పేర్కొన్నారు.కడ్తాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సాధారణ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీలో గడిచిన 5 సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధిని సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి వివరించారు. అదే విధంగా జి.పికి సమకూరిన ఆదాయం, చేపట్టిన వ్యయాలను ఆయన చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో ఇంకా చేపట్టవలసిన అభివృద్ధి పనులను సమావేశం దృష్టికి తీసుకువచ్చి పలు తీర్మాణాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో రైతు వేదిక, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, వైకుంఠ ధామం, సిసి రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు, అంతర్గత మురుగు కాలువల నిర్వాహణ, పురాతన కట్టడమైన బుర్జు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, వివిధ కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు, ప్రధానంగా తాగునీటి కొరకు తీసుకున్న జాగ్రత్తలు, కరోనా సమయంలో సిబ్బంది, పాలకవర్గం చేసిన కృషిని, వివిధ అభివృద్ధి పనులను గురించి సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి సమావేశంలో క్షుణ్ణంగా వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ తీరు తెన్నులను, సిబ్బంది విధులను గుర్తు చేస్తూ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా గతఐదు సంవత్సరాల సమయంలో రాజకీయాలకతీతంగా సహకరించిన పాలకవర్గసభ్యులను, పంచాయతీ సిబ్బందిని, కార్యదర్శిని ఆయన శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా ఈనెల 30వ తేదీన ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, మల్లయ్య, బిక్షపతి, మహేష్, సువర్ణ, గణేష్, దీపికా రెడ్డి, ఎట్టమ్మ, బుజ్జమ్మ, కో ఆప్షన్ సభ్యులు వెంకటయ్య గౌడ్, నాయకులు లాయక్ అలీ, క్యామ వెంకటయ్య, రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘువేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 30న మాడ్గుల మండలానికి ఎమ్మెల్యే కసిరెడ్డి రాక

- వివిధ గ్రామాల నూతన పంచాయతి భవనాలకు ప్రారంభోత్సవాలు, వంతెన నిర్మాణానికి శంఖుస్థాపన
- మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ శ్రేణులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 27): మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలలో ఈనెల 30న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతి భవనాలు, వైకుంఠధామానికి ప్రారంభోత్సవాలు, వంతెన నిర్మాణానికి శంఖుస్థాపనతో పాటు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి పర్యటన వివరాలను శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరిస్తూ ఉదయం 10గంటలకు మండలంలోని కొత్త బ్రాహ్మణపల్లి నూతన గ్రామపంచాయతి భవనానికి, 11గంటలకు పాత బ్రాహ్మణపల్లి వైకుంఠధామానికి ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతులమీదుగా బ్రాహ్మణపల్లి నుండి ఆర్కపల్లి రహదారిలో వాగుపై వంతెన నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమంతో పాటు మండల కేంద్రంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతరం మండల పరిధిలోని నల్లవారిపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతి భవనానికి ప్రారంభోత్సవ ం గావించడం జరుగుతుందని భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఆయా గ్రామాలలో నిర్వహించే కార్యక్రమాలకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# స్వర్ణోత్సవ సకుటుంబ ఆత్మీయ సమ్మేళనం



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 27): మణికొండ మున్సిపల్‌లోని పంచవటి కాలనీ ముహూర్తం బంకెట్ హాల్‌లో స్వర్ణోత్సవ సకుటుంబ ఆత్మీయ సమ్మెళనం నిర్వహించగా ముఖ్యఅతిధిగా మాజీ ఉప రాష్ట్రపతి వెంక య్య నాయుడు విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 వసంతాల స్నేహబంధం ఒక జీవిత కాల భావోద్వేగాలు అలింగనాలు, అప్యాయతలు, ప్రేమానురాగాలు మధ్య మనకు విద్యాబుద్దులు నేర్పిన గురువర్యులు ఈ స్వర్ణోత్సవ ఈ స్వర్ణోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ బిజెపి వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి ఆయనకు స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షులు దూళిపాల సీతారాం, మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప, మాజీ ఎంపిటీసి ఎం.రాఘవరెడ్డి, కౌన్సిలర్ వందన, శ్వేతా, కో అప్షన్ మెంబర్ లక్ష్మీ, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనితాదేవి, నాయకులు కె.నర్సయ్యచారి, బి.రవికాంత్‌రెడ్డి, ఆనంద్‌రావు, శివరాంరెడ్డి, రంగబాబు, కె. ప్రభాకర్ రెడ్డితో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పదిలో మంచి మార్కులు సాధించాలి

**-విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన దాత బుచ్చిరెడ్డి**




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 27) : విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని గుంబాల సహకార సంఘం చైర్మెన్ నక్క బుచ్చిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుండాల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాత నక్క బుచ్చిరెడ్డి స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని, వచ్చే 10తరగతి పరీక్షల్లో పాఠశాలకు మంచి ఉత్తీర్ణత శాతం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణిశ్రీ, సర్పంచ్ ప్రణతిరెడ్డి, పాఠశాల ఏఎంసీ చైర్మెన్ యాదగిరి తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలపై మంత్రులను కలిసిన ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 27) రాష్ట్ర ప్రచారం ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏనుగు జంగారెడ్డి శనివారం రాష్ట్ర మంత్రులను సచివాలయ ంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మహేశ్వరం నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి బస్సుల సంఖ్య పెంచాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కలిసి వినతి పత్రం ఇచ్చారు. నియోజకవర్గం పులిమామిడిలో గల చీకటి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దీపదూప నైవేద్యాల కోసం అలాగే దేవాలయాల అభివృద్ధి కోసం విధులు కేటాయించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరినట్లు తెలిపారు.ధరణి పోర్టలను ప్రక్షాళన చేయాలని కోదండ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసి, కందుకూరు మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయడం కోసం ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానం పలికినట్లు జంగారెడ్డి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అందుగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్రతో దేశప్రజల్లో సమగ్రతాభావం

**కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు, న్యాయవాది మల్లేపల్లి జగన్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 27): ఆలిండియా కాంగ్రెస్‌కమిటి నేత రాహుల్‌గాంధీ ఈశాన్య భారతం నుండి పశ్చిమ భారతానికి చేపట్టిన భారత్‌జోడో న్యాయ్‌యాత్రతో దేశప్రజల్లో సమగ్రతాభావం పెరుగుతున్నట్లు కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు, న్యాయవాది మల్లేపల్లి జగన్ అన్నారు. దేశప్రజలంతా రాహుల్‌గాంధీచి ప్రధానిగా చేయడానికి సంసిద్ధులై ఉన్నట్లు, రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు సంపూర్ణ మద్ధతిచ్చి భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామాన్ని శుక్రవారం కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్ సందర్శించారు. ఈ సందర్భంగా తమ మండలానికి విచ్చేసిన కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడిని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్‌లు శాలువాలతో సత్కరించారు. అదే విధంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దళపతిగౌడ్, వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు భట్టు నర్సిరెడ్డిలను పార్టీ శ్రేణులు శాలువాలతో సత్కరించారు. అనంతరం న్యాయవాది జగన్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణలో బీఆర్‌ఎస్ కనుమరుగు అవుతుందని, దేశంలో బిజెపి బలహీనపడుతుందని ఎద్దేవా చేశారు.గడిచిన 10 సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో చేపట్టిన స్కీములన్ని స్కాములేనని,వాటివల్ల పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని జగన్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటిఎఫ్ ఉపాధ్యాయసంఘం జిల్లా నాయకులు పులికంటి లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరేష్, మేరావత్ రమేష్‌నాయక్, కొల్కులపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివగౌడ్, ఉపాధ్యక్షులు బద్ది సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న డాక్టర్ అశోక్‌కుమార్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 27 ) : కొందుర్గు పశువైద్యశాల డాక్టర్ ఆర్ అశోక్‌కుమార్ గణతంత్ర్య వేడుకల సందర్భంగా ఉత్తమ డాక్టర్‌గా అవార్డు అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులను చైతన్య పరుస్తూ పశువులకు ఎప్పటికప్పుడు వైద్య సదుపాయాలు అందిస్తూ ముందుకు సాగడం పట్ల అవార్డు వరించినట్లు ఆయన తెలిపారు. ఈ అవార్డు జిల్లా కలెక్టర్ పశువైద్యశాఖ అధికారుల నుంచి అందుకున్నట్టు ఆయన మీడియాకు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన జూనియర్ వెటర్నరి డాక్టర్ అశోక్‌కుమార్‌కు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు రైతులు శుభాకాంక్షలు తెలిపారు.

# గంజాయి విక్రయిస్తే జైలుకే...

**• గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు • విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఐ ఏ.రాములు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ఏ.రాములు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 27): గంజాయి విక్రయించినా, సేవించినా నేరమేనని వారిపై పీడీ యాక్టు కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని కొడంగల్ సీఐ ఏ.రాములు హెచ్చరించారు. కొడంగల్ మండలంలోని రావుల్‌పల్లి చెక్‌పోస్టు సమీపంలో ద్విచక్రవాహనంపై గంజాయి తరలిస్తుండగా కర్నాటక రాష్ట్రం మొదిన గ్రామానికి చెందిన హుసేనప్ప, నాగరాజు, కొడంగల్ మండలం రావుల్‌పల్లికి చెందిన దస్తప్పలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన వివరాలను శనివారం కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో సీఐ వెల్లడించారు. ఎస్సై భరత్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్, కానిస్టేబుల్‌లు నరేందర్‌రెడ్డి, కృష్ణ, బాబు మండలంలోని రావుల్‌పల్లి చెక్‌పోస్టు సమీపంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై కర్నాటక నుంచి కొడంగల్‌కు వస్తుండగా అనుమానంతో వారిని తనిఖీ చేయగా ఓ బ్యాగులో రెండు కిలోల గంజాయి పట్టుబడిందని తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ దాదాపు రూ.40వేలు ఉంటుందన్నారు. దీంతో గంజాయిని స్వాధీనపర్చుకొని ముగ్గురిని కొడంగల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదుతో ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించగా గత ఆరు నెలల క్రితం కర్నాటక నుంచి గంజాయిని తీసుకొచ్చి కొడంగల్ పరిసర ప్రాంతాల్లో కొంత మంది యువకులకు కిలో చొప్పున రూ.20వేలకు విక్రయిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఈ సంఘటనలో ముగ్గురిపై చట్టపరమైన చర్యలతో శనివారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి గంజాయిని పట్టుకున్న కొడంగల్ ఎస్సై భరత్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్, కానిస్టేబుల్‌లు నరేందర్‌రెడ్డి, కృష్ణ, బాబులను సీఐ అభినందించారు.

ఈ సందర్భంగా సీఐ ఏ.రాములు మాట్లాడుతూ గంజాయికి అలవాటుపడిన యువత దానికి బానసలుగా మారిపోయి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. గంజాయి సాగు, నిల్వ, రవాణా, విక్రయాలు, సేవించడం చట్టరీత్యా నేరం అవుతుందన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి పట్ల సమాచారం తెలిస్తే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందిస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అనుమానం ఉన్న ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని అందించి ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. జల్సాలకు అలవాటుపడి గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడితే పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# మున్సిపాలిటీలో మూడు కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మాణం

**– చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సభ్యులకు సన్మానం చేసిన దృశ్యం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 27) : మున్సిపాలిటీలో దాదాపు మూడు కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించిందని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిల్‌లో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులు, ఇక నుండి చేపట్టాల్సిన పనులగురించి కౌన్సిల్ సమావేశంలో చర్చించినట్లు, ప్రధానంగా మున్సిపాలిటీ వైకుంఠ దామాలు, మౌలిక సదుపాయాలకు పెద్ద పీటవేస్తున్నామని అన్నారు. కౌన్సిల్ సభ్యులు ఎన్నికై నేటికి 4 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేక్ కట్ చేసి సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, నర్రి ధనలక్ష్మి కాశయ్య, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, భైర హిమ ఐలయ్య, మెట్టు బాల్‌రెడ్డి, నల్లవెల్లి లక్ష్మి శేఖర్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, అబ్బవతి సరిత స్వామి, మోటుపల్లి పోచమ్మ శ్రీనివాస్, సుర్వి సుధాలక్ష్మి శ్రీనివాస్, బద్దం మమత జగన్ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, మున్సిపాలిటీ ఏఈ నరేష్ కుమార్, తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# యాలాల్ నూతన ఎస్ఐ పి.శంకర్‌కు సన్మానం

**ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు**



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 27)ః మండల కేంద్రంలో శనివారం పోలీస్‌స్టేషన్ లో నూతన ఎస్ఐగా శంకర్ బాధ్యతలు స్వీకరించిన. ఎస్ఐ శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భీమయ్య,హన్మంత్ ముదిరాజ్ దేవనూర్ కాంగ్రెస్ యువ నాయకుడు కిరణ్ రావు ఆధ్వర్యంలో ఘనంగా ఎస్ఐ శంకర్ ను యాలాల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... యాలాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, నేరాలు, రోడ్డు ప్రమాదాలు నియంత్రణకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపోల్ రాములు, గంతల్ మొయిజ్, సంకారం లాలు, దూస శేఖర్, కరన్ కోట్ బషీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్, గోనెగారి చిన్న, సోషల్ మీడియా యాలాల మ్యాదరి నవీన్ దేవనూర్ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జీవన్ కిషన్,గోవింద్ బంజారా సంఘం, బబ్లు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి మృతి బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 27)ః గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైటకు వెళ్తూ కొందుర్గ్ సమిపంలోని రామచంద్రపురం దగ్గర ఉపాధ్యాయుడు లక్ష్మారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమైన విషయం అని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండవేల్కిచర్ల గ్రామంలో మృత్తిని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో దోమ జడ్పిటిసి నాగిరెడ్డి, దోమ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, స్థానిక నాయకులు కొత్త బలిజ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 27)ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వ ర్యంలో నేడు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసు కోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ... నేడు పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు టిఆర్ఆర్ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని. ట్రీట్మెంట్ తర్వాత ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

# యాలాల ఎస్ఐగా పి.శంకర్



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 27)ః యాలాల మండల కేంద్రంలో శనివారం ఎస్ఐ అరవింద్ తాండూరు టౌన్ బదిలీ అయ్యారు. యాలాల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అరవింద్ నుంచి శనివారం ఎస్ఐగా శంకర్ బాధ్యతలు స్వీకరించారు. బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి యాలాలకు బదిలీ చేశారు. యాలాల ఎస్ఐగా అరవింద్ కుమార్ దాదాపు సంవత్సరాల పాటు విధులు నిర్వహించారు. ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ యాలాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, నేరాలు,రోడ్డు ప్రమాదాలు నియంత్రణకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ శంకర్‌కు తాండూరు ఎస్ఐ అరవింద్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎంపికైన బల్మూరి వెంకట్‌ను మర్యాద పూర్వకంగా కలసిన నానావత్ శావాజీ నాయక్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 27) : ఎమ్మెల్యే కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌ను ఆయన నివాసంలో మేడ్చల్ జిల్లా ఎన్‌ఎస్‌యూఐ కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు వినయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చింతపట్లలో లీప్ సంస్థ ఆధ్వర్యంలో భూ సమస్యల శిబిరం ఏర్పాటు

●దరణితోనే రైతులకు చాలాఇబ్బందులు ●రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 27): యాచారం మండల పరిధిలో చింతపట్ల లో లీప్ సంస్థ ఆధ్వర్యంలో భూ సమస్యల పరిష్కారం కోసం శిబిరాలను ఏర్పాటు చేయన్నట్లు లీప్ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీవన్ రెడ్డి తెలిపారు. శనివారం అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ధరణి వల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అందుకే ఈ యాచారం మండలాన్ని ఒక ఫైలెట్ టీం గా పనిచేస్తున్నామన్నారు. 15 గ్రామాలలో కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఇప్పటివరకు రైతుల దగ్గర 1500 దరఖాస్తులు తీసుకున్నామన్నారు. మిగతా గ్రామాలను కూడా దరఖాస్తులు తీసుకుంటున్నట్టు తెలిపారు. అసైన్మెంట్ భూములు మోటివేషన్ కావడంలేదని. కోర్టులలో భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని. విస్తీర్ణం తగ్గిందని. అనేక సమస్యల మీద దరఖాస్తులు వచ్చినయని తెలియజేశారు. వీటన్నింటినీ ప్రభుత్వం దృాఎష్టికి మరియు ధరణి కమిటీ చైర్మన్ కోదండ రెడ్డి కి దృాఎష్టికి తీసుకెళుతున్నట్టు తెలిపారు. యాచారం మండలంలోని రైతుల భూ సమస్యలను పరిష్కరించే మార్గం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అమృాఎత సాగర్. మాజీ పిఎసిఎస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి. ఇటికాల లక్ష్మారెడ్డి. లిక్కి సుధాకర్ రెడ్డి. ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి. వేణు మచ్చ జంగయ్య. వార్డు సభ్యులు మస్కు సత్తయ్య. గిరి ప్రభాకర్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ (జనవరి 27):ఇబ్రహీంపట్నం మండలంలోని నాగన్ పల్లి, పోల్కంపల్లి, ముక్కు నూర్, దండు మైలారం గ్రామాల్లో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ,అంగన్వాడి భవనము రూ.64.80 లక్షలతో వివిధ అభివృాఎద్ధి పనులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్థానిక సర్పంచులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. అభివృాఎద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని అన్నారు.గ్రామంలో ఏర్పడ్డ వివిధ రకాల సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికై ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు.ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని.. నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృాఎద్ధి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృాఎపేష్, జడ్పిటిసి మహిపాల్,సర్పంచ్ ఎర్ర జగన్,ఎంపీటీసీ మంగ రవీందర్,పిఆర్ ఇంద్రసేన రెడ్డి,ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల రవీందర్ ,కాంగ్రెస్ నాయకులు ,గ్రామస్తులు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీవో రవిందర్‌రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 27): ఉత్తమ సేవలు నిర్వహించినందుకుగాను కందుకూరు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రవిందర్‌రెడ్డికి గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందజేశారు. శనివారం మండల ఎంపీడీవో కార్యాలయంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రాములు,సూపర్ అసిస్టెంట్ రహమాన్, టీఏలు తిరుపతయ్య, గోపాల్,శోభరాణి, పీల్డ్ అసిస్టెంట్ అక్కెపల్లి శ్రీనివాస్, సీహెచ్ రవిందర్, డి.శేఖర్, జె.శ్రీనివాస్, ఎస్.రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వెంకట్ బల్మూరికి ఘన స్వాగతం పలికిన దుద్దు ప్రణయ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బల్మూరి వెంకట్ రంగారెడ్డి జిల్లా పర్యటలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయనకు రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు దుద్దు ప్రణయ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేగులపాటి రితీష్‌రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ నాయకులు సాయి, మహేష్, వర్ధన్, విశేష్, ఉదయ్, బాబ్జీ, మణికంఠ, పవన్,నవీన్, సురేష్, ఇమ్రాన్, రాజు, అనిల్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యలను పరిష్కరించాలి

కార్పొరేటర్ రావులకోళ్ల మాలతీ నాగరాజు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి శాఖ కిస్మత్‌పూర్ సెక్షన్ మేనేజర్‌ను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ రావులకోళ్ల మాలతీ నాగరాజు కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వెస్టండ్ కాలనీ, హిమగిరినగర్ కాలనీ, సాయి బాలాజీ నగర్ కాలనీ, ఇండస్ వ్యాలీ, సంఘం సిటీ, కాలనీలలో సరిపోను మంచినీటి సరఫరా జరగడం లేదన్నారు. దీంతో పాటు మంచినీటి సరఫరా చేసే సమయంలో ఎక్కువ సేపు నీటి సరఫరా చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పందించిన జలమండలి అధికారులు వీలైనంత త్వరలో 13 వ వార్డులో మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో తారాస్థాయికి రాజకీయం



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో రాజకీయం రోజురోజుకు వేడెక్కుతుంది. ఒకరిపై ఒకరు ఆరోపణలు తారాస్థాయికి చేరాయి. ఈ మధ్య కాలంలో మేయర్ ఆదర్శనగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని వచ్చి ఆరోపణలకు శనివారం మేయర్ వివరణ ఇచ్చారు. మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని వివరణ ఇచ్చారు. మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ చెప్పేది ఇవన్నీ అసత్యాలను బీజేఎంసీ 17 వ వార్డు కార్పొరేటర్ భర్త మద్దెల ప్రేమ్‌గౌడ్ మరొక వీడియోలు చేసి సోషల్ మీడియాలో పెట్టారు. మద్దెల ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ.. మేయర్ మహేందర్‌గౌడ్ కమ్యూనిటీహాల్ నిర్మాణంలో అవకతవకలు జరగలేదని ప్రజల మధ్యలో నిరూపిస్తే తాను తన భార్యతో కార్పొరేటర్ పదవికి ప్రజల మధ్యనే రాజీనామా చేస్తానని అన్నారు. ఒకవేళ అవినీతి జరిగిందని నిరూపిస్తే మేయర్ రాజీనామా చేస్తాని అని సవాల్ విసిరారు. మరి ఏం జరుగుతుందో చర్చకు ప్రజల మధ్యలో పెట్టడానికి ఇద్దరు నాయకులు ఒప్పుకుంటారో లేదో అని స్థానిక ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. కార్పోరేషన్ ప్రజలు కూడా ఇన్ని లక్షల రూపాయల అవినీతి జరిగిందా అనే ఆలోచనలో పడ్డారు.

### మృతురాలి కుటుంబానికి కలకొండ మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 27): మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన నాయిని మంగమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం ఉదయం మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ గొర్రె పవన్ కుమార్‌రెడ్డి వెంటనే స్పందించి మృతురాలి కుటుంబానికి 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సమకూర్చగా ఇట్టి ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకులతో కలిసి బిఆర్ఎస్ యువజన విభాగం మండల కోశాధికారి గోరంట్ల మల్లేష్‌యాదవ్ మంగమ్మ కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలకొండ ఆంజనేయులు, పులి రమేష్,, పల్లె నరేష్, డొంకి నవీన్, నాయిని సైదులు, డొంకి రాము, పులి శివ, నాయిని విజేందర్, నాయిని శ్రీశైలం, కలకొండ రాములు, బుర్రి సతీష్, మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతకు సన్మానం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జనవరి 27) : చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. అనురాధకు ఉత్తమ సేవలు అందించినందుకు గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే అవార్డు వరించింది. అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ ఆర్.అనురాధను శనివారం చేవెళ్ల బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు టి.సుధాకర్, ఎం.సంతోషి, కళాశాల అధ్యాపకులు శేషాద్రిలు పూలమాలలు, శాలువతో సన్మానించి అభినందించారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందని, కళాశాల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యమని ప్రిన్సిపాల్ తెలిపారు.

### ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొనండి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం అందజేసిన కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి27):జల్ పల్లి మున్సిపాలిటీ వాది ఏ ముస్తఫా లో జరిగే ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన 21 వార్డు కౌన్సిలర్ షేక్ అప్జల్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మతిన్ పటేల్ సాహెబ్. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మైనార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, సయ్యద్ ఇద్రీస్, సోషల్ మీడియా సయ్యద్ అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## థామస్ అల్వా ఎడిసన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 27): ప్రపంచానికే వెలుగునిచ్చిన థామస్ అల్వా ఎడిసన్ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ప్రవేట్ ఎలక్ట్రిషన్ వర్కింగ్ అధ్యక్షుడు కొండ్రపల్లి జగన్ అన్నారు. థామస్ అల్వా ఎడిసన్ జయంతిని పురస్కరించకుని శనివారం కందుకూరు మండల కేంద్రంలో కందుకూరు, మహేశ్వరం మండలాల ఫ్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి యూనియన్ సభ్యుడు సభ్యత్వం తీసుకుని ప్రభుత్వం అందిస్తున్న 10 లక్షల ఇన్స్‌రెన్స్ పొందాలన్నారు. విధిగా ప్రతి ఒక్కరు లేబర్ కార్డు నమోదు చేసుకోవాలని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షుడు గాదే సత్తయ్య,ప్రధానకార్యదర్శి రవి, కోశాధికారి కుమార్, సలహాదారుడు చెన్నయ్య, తుక్కుగూడ ఇంచార్జీ యాదిరెడ్డి, కమిటీ సభ్యులు సంజయ్ రాథోడ్, ప్రవీణ్, సాయికిరణ్, వినోద్, శ్రీకాంత్, రాజు, రామస్వామి, గాదే శ్రీధర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### జానంపహాడ్ సైదులు బాబాగంధం ఉత్సవాలకు నవీన్‌గౌడ్ విరాళం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 27): మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామంలో నిర్వహించనున్న జానంపహాడ్ సైదులు బాబా గంధం ఉత్సవాలకు కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్ శనివారం 5001 రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు స్థానిక వార్డుసభ్యులు బోదాసు కల్పనశ్రీశైలం, నాయకులు కాస వెంకటయ్య తదితరులతో కలిసి ఉత్సవాల నిర్వాహకులైన కట్ట పెద్దయ్యకు విరాళం నగదును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతియేటా జానంపహాడ్ సైదులు బాబా గంధాన్ని తీసుకువచ్చి తమ గ్రామంలో ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ యేడాది ఉత్సవాల నిర్వాహణకు తనవంతు తోడ్పాటునందించినట్లు తెలిపారు.అంతేగాకుండ ప్రతి శుక్రవారం స్థానికులతో పాటు వివిధ గ్రామాల నుండి భక్తులు ఇక్కడికి పెద్దసంఖ్యలో వస్తారని ఆయన వెల్లడించారు. నల్లజెర్వులో జానంపహాడ్ సైదులు బాబా గంధం ఉత్సవాల విజయవంతానికి ప్రజలంతా సహకరించాలని నవీన్‌గౌడ్ కోరారు.

# విద్యార్థి దశలో చదువు ఎంతో ముఖ్యమో..క్రీడలు అంతే ముఖ్యం

## నవీన ఆదర్శ పాఠశాలలో తైక్వాండో కరాటే పోటీలను ప్రారంభించిన సీఐ, ఎస్సై



కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశాంస పత్రాలు అందించిన సీఐ, ఎస్సై, కరాటే మాస్టర్లు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 27): విద్యార్థి దశలో చదువు ఎంతో ముఖ్యమో..క్రీడలు అంతే ముఖ్యమని కొడంగల్ సీఐ ఏ.రాములు, ఎస్సై భరత్‌రెడ్డి అన్నారు. శనివారం కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ నాంచాక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కరాటే మాస్టర్ మనోహర్, వైస్ ప్రసిడెంట్ గంటి సురేశ్‌కుమార్‌లు విద్యార్థులకు నిర్వహించిన తైక్వాండో కరాటే పోటీలను వారు ప్రారంభించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వారు ప్రశాంస పత్రాలు, మెడల్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కరాటే నేర్చుకోవడంతో ఆత్మరక్షణతో పాటు శారీరక ధృఢత్వానికి దోహద పడుతుందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనేందుకు విద్యార్థులు ఆసక్తి కనబర్చాలని సూచించారు. గత 6 సంవత్సరాలుగా విద్యార్థిని, విద్యార్థులకు తైక్వాండో కరాటే శిక్షణను ఉచితంగా నేర్పిస్తున్న కరాటే మాస్టర్ సురేశ్‌ను వారు అభినందించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ సీఐ ఏ.రాములు, ఎస్సై భరత్‌రెడ్డి, కరాటే మాస్టర్‌లు మనోహర్, సురేశ్, వార్డెన్ రాజును శాలువాలతో సన్మానించారు.

కరాటే శిక్షణను విద్యార్థులకు ఉచితంగా నేర్పిస్తామని, వారంలో రెండు రోజులు బుధ, శనివారాల్లో ఉదయం 6 గంటల నుంచి 7:30 గంటల వరకు కొడంగల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శిక్షణ ఉంటుందని కరాటే మాస్టర్ సురేశ్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## ★ వికారాబాద్ జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్

వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 27)ః ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వికారాబాద్ లో నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ విధానం పైన ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా జనరల్ లో 35, ఒకేషనల్‌లో 13ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జనరల్ ద్వితీయ సంవత్సరంలో 4,177 మంది సైన్స్ విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులలో మొదటి సంవత్సరంలో 1,352 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 1,259 మంది ప్రాక్టికల్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి జనరల్, ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుండి ప్రారంభమవుతాయని అదేవిధంగా ఫిబ్రవరి 15 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్, ప్రింటర్ తో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు రెండు సెషన్ల లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బ్యాచ్ ల వారీగా, సబ్జెక్టుల వారీగా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు, ప్రాక్టికల్ టైమ్ టేబుల్ వారు చదువుతున్న కళాశాల ప్రిన్సిపాళ్ల దగ్గర నుండి పొందవచ్చున్నారు. ప్రాక్టికల్ పరీక్షల సమయంలో విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందు చేరు కునేలా విద్యార్థులకు వారి తల్లి దండ్రులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రత్యేక అధికారి తరుణ్ కుమార్

# కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం

జిల్లా అధికారిని ప్రత్యేకంగా సన్మానించిన ఎంపీడీవో, ఎంపీఓ కార్యదర్శులు



యాలాల్, మేజర్‌న్యూస్ (జనవరి 27)ః మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో జిల్లా ప్రత్యేక తరుణ్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. సర్పంచుల పదవీకాలం ముగిస్తుండడంతో కార్యదర్శులకు ప్రత్యేకంగా దిశ నిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో ఇంటి పన్ను వసూలు చేయాలని సూచించారు. గ్రామ కార్యదర్శులు ప్రజలతో మమేకమై మర్యాదపూర్వకంగా మాట్లాడి వారిని చైతన్యపరిచి జనవరి 31 తేదీ వరకు 100% ఇంటి పన్ను వసూలు చేయాలని సూచించారు. సర్పంచుల పదవీకాలం ముగిస్తుండడంతో సకాలంలో గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మానం ప్రకారం అన్ని రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలని అన్నారు.

ప్రతి సర్పంచ్ సంతకాలతో రికార్డులు పూర్తిస్థాయిలో ఉంచుకోవాలని అన్నారు. అనంతరం గ్రామాలలో పరిశుభ్రత పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిపిఓ కార్యదర్శిలను ఆదేశించారు. గ్రామాల్లో ముఖ్యంగా త్రాగునీటి సమస్యలను రాకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చూచుకోవాలని అన్నారు. గ్రామాలలోనే కార్యదర్శులు ఉండి ప్రజల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఉండాలి అన్నారు. సర్పంచులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా కార్యదర్శిలు చూచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలీల,ఎంపీఓ యాదయ్య వివిధ గ్రామాల కార్యదర్శిలు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్రొజెక్టర్‌ను అందజేసిన మాన్‌సింగ్

దోమ,మేజర్ న్యూస్ (జనవరి 27)ః దోమ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల పోతిరెడ్డిపల్లి తండాకు చెందిన మాన్ సింగ్ తన భార్య కీర్తిశేషులు లాలమ్మ జ్ఞాపకార్థం పాఠశాలకు ప్రొజెక్టర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలుకు అందజేశారు. ఈ సందర్భంగా మాన్ సింగ్ మాట్లాడుతూ... తన పిల్లల మాదిరిగా ఇతర విద్యార్థులు కూడా మంచిగా చదవాలని ఉద్దేశంతో పాఠశాలకు ప్రొజెక్టర్ ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మిశంకర్, డిప్యూటీ సర్పంచ్ గోవర్ధన్, వార్డ్ నెంబర్ కృష్ణ, ఉపాధ్యాయురాలు శివ లీల, అంగన్వాడి టీచర్ తులసి, గ్రామ పెద్దలు నారాయణ, బబ్యా నాయక్, శంకర్ ,యువకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

## ● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ,మేజర్ న్యూస్ (జనవరి 27)ః దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన బుసని బాలరాజ్ విద్యుత్ షాక్ తగిలి గత ఆరు నెలలు క్రిందట మృతి చెందారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందుకు గాను బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు భాదితు కుటుంబ సభ్యులకు రూ. 2,00,000 మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగిరెడ్డి, వైస్ ఎంపిపి మల్లేశం,సర్పంచుల సంఘం అధ్యక్షులు కే. రాజిరెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య,మార్కెట్ చేర్మెన్ ముకుంద అశోక్, మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ గార్లపల్లి మల్లేశం, ఎంపిటిసి విజయ ఆంజనేయులు, మోత్కూర్ ఉప సర్పంచ్ కరణం శ్రీకాంత్ రావు,పార్టీ గ్రామ అధ్యక్షులు రుక్మయ్య గౌడ్,మేకల సిద్దు,ఎర్ర అంజిలయ్య,మున్వర్ అలీ, సైదుపల్లి భీమయ్య,బుసని కృష్ణయ్య,ఖాసీం, బాలయ్య, గార్లపల్లి వెంకటయ్య, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా రాకొండ కాంగ్రెస్ నాయకులు



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ,మేజర్ న్యూస్ (జనవరి 27)ః దోమ మండలపరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన హరిజన్ బండి రామయ్య శుక్రవారం నాడు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామా కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు రూ. 6500 అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించి, అన్ని విధాలుగా అండగా ఉంటామన్ని కుటుంబానికీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, ఉప సర్పంచ్ కొత్త జంగయ్య,చాపల బద్రి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుకొత్త చంద్రయ్య, చాపల శ్రీనివాస్,మజ్జిగ నరసింహులు, గుర్నాథ్ రెడ్డి, నీరటి కిష్టయ్య, కొత్త అంజిలయ్య,వడ్ల సురేందర్, మజ్జిగ వెంకటయ్య, తలారి శేఖర్,బండి నరసింహులు, బండి రమేష్, బండి శీను,కావలి రామచంద్రయ్య, మజ్జిగమైపాల్ , మజ్జిగ బందయ్య, బండి బాలయ్య, బండి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి శరత్ కుమార్ రెడ్డి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ,మేజర్ న్యూస్ (జనవరి 27)ః దోమ మండల పరిధిలోని రాకొండగ్రామానికి చెందిన హరిజన బండి రామయ్య శుక్రవారం నాడు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తన అనుచరుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరుల ద్వారా ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, ఉపసర్పంచ్ కొత్త జంగయ్య,చాపల బద్రి,మజ్జిగ నర్సింలు, కొత్త చంద్రయ్య,నీరటి కిష్టయ్య, గురునాథ్ రెడ్డి, వడ్ల సురేందర్, చాపల శ్రీనివాస్,మజ్జిగ వెంకటయ్య, కావాలి రానీచంద్రయ్య,కొత్త అంజయ్య,మజ్జిగ మైపాల్,గ్రామస్తులు కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన రైతన్న...

- బీజాపూర్ - హైదరాబాద్ హైవేపై ధర్నా
- పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్



హైవేపై ధర్నా చేస్తున్న రైతులు

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 27)ః రైతన్నలు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం పరిధిలో రైతన్నలు రోడ్డెక్కి ఆందోళన నిర్వహించారు. వివరాల్లోకి వెళితే శనివారం పరిగి మార్కెట్ కు రైతన్నలు ధాన్యాన్ని అమ్మడానికి తీసుకువెళ్లగా అక్కడ దళారుల చేత పంటలకు గిట్టుబాటు ధర కలగకుండా దోచుకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ హైదరాబాద్ బీజాపూర్ హైవేపై ధాన్యం తీసుకువచ్చి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ....రెండు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటను పండిస్తే దళారులంతా ఏకమై ధరను తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల కింద వేరుశనగ ధర రూ. 8500 పలికితే పరిగి మార్కెట్లోకి పల్లి (వేరుశనగ) అధికంగా రావడంతో ఒక్కసారిగా దళారులు అంత కుమ్మక్కై ధరను రూ. 6500కు తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదంటూ పల్లికాయ సంచిని రోడ్డుపై తెచ్చి తమ బాధను వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు. ఆత్మహత్య తప్ప తమకు వేరే గతి లేదంటూ నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల రంగ ప్రవేశం చేయడంతో పరిస్థితి ఉధృతంగా మారింది. రాజకీయ నాయకులు ధర్నా చేస్తే వారికి మద్దతు పలుకుతారని రైతులు తమ పంట కోసం ధర్నా చేస్తుంటే బెదిరింపులకు గురి చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు గిట్టుబాగా ధర ఇవ్వకపోతే ధర్నా విరమింప చేసేది లేదని రైతులకు తేల్చి చెప్పారు. డిఎస్పీ రంగప్రవేశం చేసి రైతులతో మాట్లాడారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.



వేరుశనగ రోడ్డుపై వేసి ఆందోళన చేస్తున్న రైతులు

# ప్రత్యేక అధికారుల పాలనకు వేళాయే!

## 29న ప్రభుత్వ ఉత్తర్వులు జారి చేసే అవకాశం



గ్రామ పంచాయతీ భవనం

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 27): తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌ల పదవికాలం వచ్చే నెల 1న ముగుస్తుండడంతో పంచాయతీ ప్రత్యేక పాలనకు ప్రభుత్వం సిద్దమైనట్లు తె లుస్తుంది. ఇప్పటికే మండలంలోని 35 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియామాకానికి రంగం సిద్దమైనట్లు తెలుస్తుంది. అధికారి హోదాను బట్టి ఏ గ్రామానికి నియమించాలో నిర్ణయించినట్లు సమాచారం.

**★ 29 న ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసే అవ కాశం**

ప్రత్యేక అధికారులు పాలన నియామకానికి 29 న ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ప్రత్యేక అధికారులుగా తాహసీల్దార్, ఎంపీడీవో, డిప్యూటి తహసీల్దార్, ఆర్ఐలు, ఎంపివో, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ సహ ఇంజనీర్లు, విధ్యాధికారులు, ఐసీడిఎస్ సూపర్ వైజర్లు, వ్యవసాయ అధికారులు, పశువైద్యాదికారులు, ఆరోగ్యశాఖ సూపర్ వైజర్లు, గెజిటెడ్ హెడ్మాస్టర్లను నియమంచనున్నారు.

# బీజేఎంసీలో అవినీతికి చోటు లేదు

## : మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



మాట్లాడుతున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధికి ఎక్కడా అవినీతికి తావివ్వకుండా పని చేస్తున్నామని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. ఆదర్శనగర్ కమ్యూనిటీ హాల్ విషయంలో తనపై వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆ కమ్యూనిటీ హాల్‌తో పాటు ఇంకా ఆరు కమ్యూనిటీ హాల్స్‌కు సంబంధించి మొత్తం పనులను కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పనులు చేపట్టాల్సి ఉందన్నారు. కమ్యూనిటీ హాల్ మొత్తం వ్యయం రూ. 40 లక్షలని కానీ పంచాయతీ రాజ్ శాఖ వారికి 50 శాతం నిధులు మాత్రమే మున్సిపల్ శాఖ నుంచి పంచాయతీ శాఖకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంపై తనపై చేస్తున్న అసత్య ప్రచారాలు ఆధారాలతో నిరూపిస్తే తాను ఏ చర్యలకైనా సిద్ధమని, ఒకవేళ నిరూపించని పక్షంలో వాళ్లు కూడా పదవికి రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. అనంతరం ఫైల్ ప్రతిని విలేకరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బీ. శరత్‌చంద్ర, మున్సిపల్ ఇంజనీరింగ్ ఎస్ఈ శివానంద్, డీఈ యాదయ్య, ఏఈఈ రాజ కుమార్, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యులు వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోకరి సురేష్‌గౌడ్, పాపయ్య యాదవ్, పాండు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేణు నాధంతో మైమరపించిన పూడూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు




వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 27)ః వేణు నాధంతో పూడూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి సభికులను అబ్బుర పరిచారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం జిల్లా ఎవలెక్టరేట్ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో వలు పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు చేయగా, పూడూరు మండలం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 9వ తరతగతి చదువుతున్న వజ్ర నిర్దోష, 7వ తరగతి చదువుతున్న విద్యార్థి పి. మురారి లు మురళి గానంతో సభికులను మైమరపించారు. విద్యార్థి వజ్ర నిర్దోష గణపతి పాఠతో కార్యక్రమాన్ని ప్రారంభించగా, విద్యార్థి మురారి జాతీయ గీతాన్ని వేణు నాదంతో ఆలపించి ముగించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ఆయా రంగాల్లో విద్యార్థులు రాణించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థి మురారి, వజ్ర నిర్దోష లకు పిల్లన గ్రోవిలో తర్ఫీదునిచ్చిన ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీకాంత్ ను అభినందించారు.. అనంతరం విద్యార్థుల ప్రతిభను ప్రశంసించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రేణుకాదేవి, డీఆర్డీఓ కృష్ణన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీ రాంరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, వశుసంవర్ధక శాఖ అధికారి సునిల్, మైన్స్ ఏడీ జాకబ్, డీపీఆర్ ఎం.డి. ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి మురారికి జ్ఞాపికను అందజేస్తున్న జిల్లా అడనపు కలెక్టర్ లింగ్యానాయక్

# రేపు పరిగికి కేటీఆర్ రాక

## ★ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరు




పరిగి మేజర్ న్యూస్ (జనవరి 27)ః రేపు సోమవారం పరిగి పట్టణానికి బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ రానున్నట్లు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఎస్ గార్డెన్ లో పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మధ్యాహ్నం 12 గంటలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# పల్లె ప్రగతితో జరిగిన అభివృద్ధి తరతరాలకు గుర్తుండి పోతుంది

- ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- మహేశ్వరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సర్పంచ్,ఎంపీటీసీలకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఐదేళ్లు బాగా పనిచేశారు కితాబు
- ఎన్నికలు నిర్వహించే వరకు పర్సన్ ఇంచార్జ్‌లుగా కొనసాగించాలి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 27): గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పల్లె ప్రగతి ద్వారా సత్పలితాలు సాధించామని,అందుకు ఎంపీటీసీలు, సర్పంచ్లు, పాలకవర్గాల,అధికారుల కృషి ఎంతో అభినందనీయమని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు కొనియాడారు. శనివారం మండల సమావేశ కార్యాలయంలో మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి చేపట్టిన పల్లె ప్రగతి ద్వారా సకల సౌకర్యాలు కల్పించబడ్డాయని,స్వచ్ఛ గ్రామాలుగా మారాయన్నా రు. నర్సరీలు,క్రీడా ప్రాంగణాలు,వైకుంఠ దామలు,డంపింగ్ యార్డులు, ట్రాలీలు,ట్యాంకర్ లు,క్లస్టర్ కు ఒక రైతు వేదిక,రైతు కల్లాలు మీ హయాంలో ఏర్పాటు చేయటం ఎంతో గొప్ప విషయం అని,చరిత్ర పుటల్లో నిలిచిపోతారని కొనియాడారు.చేపట్టిన పనులకు సంభందించిన బిల్లులు వచ్చేలా కృషి చేస్తానన్నారు.ప్రస్తుత సర్పంచ్ లనే పర్సన్ ఇంచార్జ్ లుగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలోఎంపీపీ సునీత అంధ్యానాయక్, మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పాండు ,ఎంపీటీసీలు, సర్పంచ్లు,అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతూన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

## స్థలం కోసం శాలివాహనుల విన్నపం



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 27): శాలి వాహనుల ఆరాధ్య దైవంగా భావించే శాలివాహన చక్రవర్తి విగ్రహ ప్రతిష్ట కోసం స్థలం చుయించాలని కోరుతూ శనివారం దోమ మండల కేంద్ర శాలి హనుల కుల సంఘం నాయకులూ దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి కి వినతి పత్రం సమర్పించారు.శాలివాహనుల హక్కులు జీవన స్థితి గతులపై అవగాహన కలిగిన దైవంగా చక్రవర్తిని తలుస్తమని అందుకు విగ్రహ ఏర్పాటుకు శాలివాహన కులం మండల వ్యాప్తంగా దోమ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతున్ననందున స్థలం చూపాలని సర్పంచ్ కె. రాజిరెడ్డి నీ శాలి వాహన సంగం మండల అధ్యక్షులు బాలకిష్టయ్య కార్యదర్శి నర్సింలు, మండల ఉపాధ్యక్షులు మల్లయ్య,దోమ గ్రామ అద్యక్షులు వీరప్ప,కోశాధికారి శ్రీశైలం,నర్సింహ,తిరుపతి ,లు కోరగా అందుకు సర్పంచ్ కె రాజిరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన
# రైతు సంఘం నాయకులు



షామిర్పేట, మేజర్ న్యూస్ (జనవరి,27): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు సంఘం ఆధ్వర్యంలో షామీర్పేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీకేఎంయు రైతు సంఘం ఉపాధ్యక్షులు డిజి సాయిల్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నిమ్మ ల నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల వెంకటరెడ్డి లు మాట్లాడుతూ... ఫిబ్రవరి 16వ, తేదీన గ్రామీణ బంధు సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం గీత పనివారల సంఘం 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షులు టి. రాములు గౌడ్, జిల్లా కోశాధికారి పి. చంద్రయ్య, సహాయ కార్యదర్శి డి. జంగయ్య, చైతన్య, భూమయ్య, వెంకటేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల
# వార్షికోత్సవ వేడుకలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 27):ఘట్‌కేసర్ పట్టణంలోని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. మాధవరెడ్డి బ్రిడ్జికి సమీపంలోని నారాయణ గార్డెన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ చిందం వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిందం వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని సూచించారు. క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన అకాంక్షించారు. వివిధ రకాల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 27): కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, పార్టీ నాయకులు గోపాల్‌రెడ్డి, ఖాసీం, రవికుమార్ తదితరులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. శనివారం హైదరాబాద్‌లో వారు సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మండల నాయకులు పాల్గొన్నారు.

## తాండూరు రూరల్ సీఐగా ఎన్.అశోక్ నియామకం
### ప్రస్తుత సీఐ ఎం. రాంబాబు ఐజి కార్యాలయానికి బదిలీ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( జనవరి27): వికారాబాద్ జిల్లా తాండూరు రూరల్ సీఐగా ఎన్.అశోక్ ను నియమిస్తూ మల్టీ జోన్ -2 ఐజి తరుణ్ జోషి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం తాండూరు రూరల్ సీఐ గా పనిచేస్తున్న ఎం.రాంబాబు ను ఐజి కార్యాలయానికి బదిలీ చేశారు.కొత్త సీఐ అశోక్ నేడు విధుల్లో చేరనున్నట్లు తెలిసింది.

## సీఎం రేవంత్ రెడ్డి,
## మంత్రి సీతక్క సహకారంతో
# 100 కోట్లు మంజూరు

- తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డితోనే తాండూరు అభివృద్ధి.
- జిల్లా కోఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా హర్షం



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 27): తాండూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి తాండూర్ అభివృద్ధి కోసం 100 కోట్లు మంజూరు చేయడం పట్ల జిల్లా కోఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా హర్షం హర్ష వ్యక్తం చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 27): బషీరాబాద్ మండల కేంద్రాల్లో నివాసముంటున్న నిర్మాలమ్మ స్వర్గస్తులైనారు. వారి అంత్యక్రియలకు తాండూర్ మాజీ ఎమ్మెల్యే యం. నారాయణ రావు మహరాజ్ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు స్థానికులు రవి పటేల్, బోనప్ప, శేఖర్, రాము నాయక్, సబయ్య వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## అల్లాపూర్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జనవరి 27): గ్రామపంచాయతీ అల్లాపూర్ నందు ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమం చేపట్టారు. శనివారం డివిజనల్ పంచాయతీ అధికారి సందర్శనలో అల్లాపూర్ లో ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమం చేపట్టారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు పక్క గ్రామ పంచాయతీ గౌతాపూర్ మరియు చెంగోల్ నుండి పారిశుద్ధ్యం సిబ్బంది మరియు ప్రైవేట్ కార్మికులతో ఈ గ్రామంలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.



## జిల్లా జ్యూడిషల్ కాన్ఫరెన్స్‌కి హాజరైన రాష్ట్ర హైకోర్టు పోర్ట్ఫోలియో, జిల్లా ఇన్చార్జి న్యాయమూర్తి అనిల్ కుమార్ జూకంటి



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 27): వికారాబాద్ జిల్లా జ్యూడిషల్ కాన్ఫరెన్స్‌కి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పోర్ట్ఫోలియో మరియు జిల్లా ఇన్చార్జి న్యాయమూర్తి అనిల్ కుమార్ జూకంటి, జిల్లా జ్యుడీషియల్ ఆఫీసర్ తో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బారసోసియేషన్ అధ్యక్షులు మరియు బృందంతో జిల్లా నూతన సముదాయ భవన్ నిర్మించుకోవడానికి గల స్థలం కొరకై వినతి పత్రం ఇస్తూ అనుగుణమైన స్థలాన్ని అతి త్వరలో కేటాయించడానికి గల చొరవ తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశరు. అదేవిధంగా నూతన భవన్ నిర్మించే వరకు ప్రస్తుతం నడుస్తున్న జిల్లా కోర్టు పరిధికి పక్కన గల ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గల 1.16 ఎకరాల స్థలాన్ని అసైన్డ్ చేసే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ న్యాయవాదులు మాట్లాడుతూ... జిల్లా కోర్టు సముదాయానికి అనుకూలమైన ప్రదేశం రైల్వే స్టేషన్ పక్కన గల ఆర్టికల్చర్ స్థలాన్ని కేటాయించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు, ఏ శంకరయ్య, సీనియర్ న్యాయవాదులు పరమానందరావు, చౌదరి యాదవ రెడ్డి, ఎన్ బస్వరాజ్ గోపాల్ రెడ్డి, బి శంకరయ్య తదితరులు ఉన్నారు.

# బడంగ్‌పేట్ అభివృద్ధికి అందరి కృషి కావాలి

- కార్పొరేషన్ సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులు సహకరించాలి - పదవీకాలంలో 4 సం..లు పూర్తయిన 5సం..రాన్ని కి అడుగు పెడుతున్న శుభ సందర్భం -బిఎంసి మేయర్, డిప్యూటీ మేయర్





బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 27); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయంలో బీ ఎం సీ సభ్యుల పదవీకాలం నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయని మేయర్ డిప్యూటీ మేయర్ లు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయంలో శనివారం పదవి కాలం 4సం..లు పూర్తయిన ఐదో సంవత్సరానికి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షత మేయర్ పారిజాత రెడ్డి వహించారు. ప్రజా ప్రతినిధులు కలిసి కేక్ కట్ చేసి, ఘనంగా కార్పొరేషన్ సిబ్బంది శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... ఈ పదవీకాలంలో తనకు సహకరించిన ప్రజలకు కార్పొరేటర్లకు కో ఆప్షన్ సభ్యులకూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరి సహకారంతో బడంగ్పేట్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. అందరి సహకారంతో అభివృద్ధిని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆమె పేర్కొన్నారు. ప్రతి కార్పొరేటర్ సమావేశానికి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ మాట్లాడుతూ... సమానత్వంతో ప్రతి పనిలో కలిసికట్టుగా కార్పొరేషన్ అభివృద్ధి చేసుకుందామన్నారు. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామన్నారు. మీ సహకారం భవిష్యత్తులోకూడ ఇలాగే ఉండాలని, ఈ ఒక్క సంవత్సరం కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిద్దామని పలు అభివృద్ధి పనులు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు, మేనేజర్ నాగేష్ బాబు, ఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, కార్పొరేషన్ వివిధ విభాగాల సిబ్బంది, 30 మంది కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్ పాషా, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధి నా ధ్యేయం ప్రజల సంక్షేమం మే నా సిద్ధాంతం : వీర్లపల్లి శంకర్

- కొత్తపేటలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం - ముఖ్య అతిథులు పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి. - స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్







కేశంపేట్, మేజర్ న్యూస్ (జనవరి 27): మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ భవన నిర్మాణం. శనివారం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి , షాద్ నగర్ శాసనసభ సభ్యులు వీర్లపల్లి శంకర్ , పార్లమెంటు సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీలు వేరైనా ప్రజలు కు ,ప్రభుత్వాలు అభివృాఎద్ధి చేయడమే ముఖ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కరెంటు, మిషన్ భగీరథ ,లో ఎంతో అభివృాఎద్ధి చెందింది అని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా మనమంతా ఒకటే సిద్ధాంతం అభివృాఎద్ధి చేయాలనే సిద్ధాంతంతో రానున్న రోజుల్లో పనిచేయాలని అన్నారు.

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటావి సర్పంచులు గ్రామాలలోకష్టపడి పనిచేస్తుంటారు . సరియైన నిధులు రాక ఎన్నో ఇబ్బందులు పడుతూ సొంత ఖర్చులతో అభివృాఎద్ధి కార్యక్రమాలు చేస్తుంటారు వారిని ఇబ్బంది పెట్టడం నాకు ఇష్టం ఉండదు. ఏ పార్టీ సర్పంచ్ అయినా నా దృాఎష్టిలో అందరూ సమానులే అని అన్నారు. ప్రజల సంక్షేమమే నాకు ముఖ్యం ఎలక్షన్లు వచ్చినప్పుడు రాజకీయాలు చేయాలి తర్వాత అందరం కలిసి మెలిసి గ్రామాలు పట్టణాలు అభివృాఎద్ధి కోసం కృాఎషి చేయాలని అన్నారు. ముఖ్య అతిథిగా వచ్చిన పెద్దలు మెంబర్ అఫ్ పార్లమెంట్ గారిని గౌరవిస్తాను అన్నారు .ఒక రో కరికి ఒక సిస్టం ఉంటుంది. ఎవరిని తప్పు పట్టరాదు అని తెలిపారు. గత ప్రభుత్వా లో సర్పంచుల కు బిల్లులు సరిగా ఇవ్వక ఇబ్బందులు పెట్టారని ఇప్పుడు సర్పంచ్ ల కు అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. గతంలో చాలీచాలని నిధులు తో ఇబ్బందులు ఎదుర్కొన్న సర్పంచులను ఎంతోమందిని చూశాను. అని అన్నారు. ఎంపీ గారిని ఎంతో గౌరవిస్తాను ఇంకా అనేక కార్యక్రమాలకు ఆహ్వానిస్తాను అని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రమశిక్షణ, ఫోటో కాల్, ముఖ్య అతిథులను గౌరవించడం, మన సాంప్రదాయం అని తెలిపారు. జెడ్పిటిసి తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్ గ్రామ ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబర్లు, కేశంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం , జగదీశ్వర్ అప్ప, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి కేశంపేట్ సర్పంచ్ వెంకట్ రెడ్డి లేమామిడి గ్రామ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ శశివర్ధన్ రెడ్డి, జగన్ రెడ్డి, అనసూయమ్మ, కర్ణాకర్ రెడ్డి , వై గిరియాదవ్, భాస్కర్ గౌడ్, పొమల్ పల్లి డిప్యూటీ సర్పంచ్ రమేష్, రావుల పెంటయ్య కోడూరు రాములు, మైనార్టీ సెల్ ఇబ్రహీం, సంగే వెంకటేష్ గౌడ్ మరియు సంబంధిత ప్రభుత్వా అధికారులు, ఎంపీడీవో, ఎంఈఓ, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వర్రప్రసాద్ , పోలీస్ సిబ్బంది మండల స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

★గౌడ కమ్యూనిటీ భవనం ప్రారంభ

కొత్తపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన గౌడ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి మరియు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గౌడ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గౌడ సంఘం నాయకులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

★ సత్తా పూర్ లో అంగన్వాడి భవనా ప్రారంభం.

సంతాపూర్ గ్రామంలో నూతనంగా నిర్వహించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎండిన వరి నారుమడిని పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్త



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 27): నందిగామ మండల కేంద్రానికి చెందిన బొడ్డగొల్ల నర్సింహులు యాదవ్ అనే రైతు తన 3ఎకరాల్లో భూమిలో సాగుచేసేందుకు పెంచిన వరినారుమడి పూర్తిగా ఎండిపోయింది. దీంతో సదరు రైతు నందిగామ మండల వ్యవసాయశాఖ అధికారిని సంప్రదించడంతో స్పందించిన ఆయన వ్యవసాయశాస్త్రవేత్తలకు సమాచారం ఇచ్చారు. ఈమేరకు శనివారం మహబూబ్‌నగర్ జిల్లా డిఎటిటిసి కోఆర్డీనేటర్ డాక్టర్ భరత్‌భూషణ్‌రావు నందిగామను సందర్శించి ఎండిపోయిన రైతు వరి నారుమడిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెర్బిసైడ్‌ను మోతాదుకు మించి లేదా ఏదైనా కాంటాక్ట్ హెర్బిసైడ్‌ను పిచికారీ చేయడం వలన నారుమడి ఎండిపోయివుండ వచ్చని వివరించారు. కలుపు నివారణ మందులు పిచికారీ చేసే ముందు రైతులంతా వ్యవసాయశాఖ అధికారిని గాని వ్యవసాయశాఖ విస్థరణాధికారులను గాని సంప్రదించి సలహాలు, సూచనలు పొందాలని కోరారు. ఎండిన నారుమడి శాంపిల్‌ను పరిశోధన నిమిత్తం తీసుకెళ్ళడం జరుగుతున్నట్లు ఆయన వివరించారు.

## నేడు యాచారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రాక

▶▶ మల్కిజ్ గూడా. గడ్డ మల్లయ్య గూడలో పలు అభివృద్ధి పనులపై శంకుస్థాపనలు

▶▶ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల సుధాకర్



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 27): ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగాడ్డి మండల పరిధిలో మల్కిజ్ గూడ. గడ్డ మల్లయ్య గూడకు పలు అభివృాఎద్ధి పనులపై పనులు ప్రారంభించడానికి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అనంతరం ఆయన మాట్లాడుతూ యాచారం మండల పార్టీ కార్యకర్తలు. నాయకులు. సర్పంచులు ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ మైనార్టీ నాయకుల సమీక్ష సమావేశం పాల్గొన్న ఖలీల్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 27) హైదరాబాదులోని తెలంగాణ భవన్లో మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో శనివారం. ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ మైనార్టీ నాయకుల సమీక్ష సమావేశంలో పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు తరలి వెళ్ళినట్టు ఆయన చెప్పారు. సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు. సమావేశంలో అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 27) మండలంలోని శంకర్ కొండ తాండ లో బి టి రోడ్డు నిర్మించాలని కోరుతూ శనివారం. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నీ హైదరాబాదులోని ఆయన నివాసంలో గ్రామ వార్డు సభ్యులు రాజు నాయక్ తాండ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కత్వ వాగు వంతెన నుండి దయ్యాల బోడు తండా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో విజయ్ రాథోడ్, రాజేష్, జైపాల్, రాజు, వినోద్ తదితరులు ఉన్నారు.

## మలేషియాలో సత్తాచాటిన హైదర్‌షాకోట్‌లోని శారదా కళాక్షేత్ర కూచిపూడి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 27) : హైదర్‌షాకోట్‌లోని శారదా కళాక్షేత్ర కూచిపూడి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ప్రపంచ ప్రసిద్ధ థాయ్ పూసం ఫెస్టివల్‌లో కూడిపూడి నాట్యం ప్రదర్శన ఇచ్చారు. మలేషియాలో ఘనంగా జరిగే ఈ అంతర్జాతీయ పండుగకు ఇండియా నుంచి వెళ్లిన రెండు బృందాలలో వీరు ఒకరు. ప్రపంచ స్థాయిలో మొట్టమొదటి సారి తమ విద్యార్థుల ప్రతిభను చాటారని అద్భుతమైన నాట్య ప్రదర్శన ఇచ్చి విదేశీయుల, థాయ్ పూసం ఫెస్టివల్ నిర్వాహకుల మన్ననలు అందుకున్నారని శారదా కళాక్షేత్ర కూడిపూడి నాట్య అకాడమీ నిర్వాహకురాలు, గురువు భావన సతీష్ తెలియజేశారు. కొన్నేళ్లుగా తన దగ్గర నాట్యం నేర్చుకుంటున్న అక్షర దేవుళ్ల, మేఘన, నిత్య శ్రీనిధి, నైనిక ఈ ఫెస్టివల్‌లో పాల్గొని కూచిపూడి నాట్య ప్రదర్శనను ఇచ్చారు. రెండు లక్షల మంది పాల్గొన్న ఈ ఫెస్టివల్‌లో అతి పెద్ద మురుగన్ విగ్రహం ముందు విదేశీయుల మధ్య నాట్యం చేయడం గొప్ప వరంగా విద్యార్థులు భావిస్తున్నారు. 12 ఏళ్లుగా హిమగిరినగర్ రోడ్ నెంబర్ 6 లో విద్యార్థులకు గురువు భావన కూడిపూడి నాట్యంలో శిక్షణ ఇస్తున్నారు. మొట్టమొదటి సారిగా విదేశాలలో ప్రదర్శన ఇచ్చిన ఈ బృందం స్వదేశానికి చేరుకున్నాక ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది.

## ఘనంగా గణతంత్ర వేడుకలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య వారి ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని చంద్ర కళా వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంతో పాటు దేశ అభ్యున్నతి కోసం ప్రాణ త్యాగాలను చేసిన అమరుల స్ఫూర్తితో దేశ అభివృద్ధి కోసం యువత ముందుకు సాగాలని కోరారు. దేశంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆనాడు భారత రాజ్యాంగాన్ని రాసిన జాతి నేతల ఆశయాల సాధనలో భాగంగా రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ యంపిఎన్. వర్ధని, పి.వి.వి సత్యనారాయణ, పి. దేవేంద్ర, జైపాల్‌రెడ్డి, బి.టి.ప్రసాద్, నమశ్శివాయ, బుగ్గయ్య, కాలనీ పెద్దలు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. జెండావిష్కరణ కార్యక్రమం అనంతరం కాలనీ వాసులకు మిఠాయిల పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు తెలిపారు. సెక్రటరీ వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు.

## ఏకాగ్రతతో చదివితేనే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు : సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 27): ఏకాగ్రతతో చదివితేనే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వినోబా నగర్ లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో చట్టాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా నేషనల్ గర్ల్స్ చైల్డ్ డే సందర్భంగా ఆమె ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ బాలికలకు ఎలాంటి ఆపద వచ్చినప్పుడు అయినా ధైర్యంగా ఎదుర్కోవాలి గాని బాధ, భయంతో కృూంగిపోవద్దని స్ఫూర్తినిచ్చారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, చిన్న చిన్న విషయాలకు గొడవపడి కోర్టుల చుట్టూ తిరిగి డబ్బు, సమయాన్ని వృాధా చేసుకోవద్దని పేర్కొన్నారు. బాల్యవివాహాల వలన అమ్మాయిల చదువు ఆగిపోవడం, అనారోగ్యానికి గురవడం వంటి పలు ఇబ్బందులకు గురవుతారన్నారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్‌ను అన్ని పార్టీకి ఆదివాసీలకే కేటాయించాలి



సోమాజిగూడ/మేజర్మ న్యూస్ : మహబూబాద్ పార్లమెంట్ టికెట్ను ఆదివాసీలకే కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే, ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జాతీయ అధ్యక్షులు, అఖిల భారతీయ ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ ఆదివాసీ అఖిల పంక్ష సంఘాల జేఏసీ చైర్మన్ చందా లింగయ్య లింగయ్య దొర డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2009లో భద్రాచలం నుంచి మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గంగా ఏర్పడిన తర్వాత తమకంటే తక్కువ జనాభా ఉన్న లంబాడీలకే టికెట్లు ఇస్తూ వస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గంలో ఆదివాసీలు 3,22,942 ఉంటే లంబాడీలు 2,59,579 ఉన్నారని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్తో సహా అన్ని పార్టీలు ఆదివాసీలకే అవకాశం కల్పించాలని, లేని పక్షంలో మరో ప్రత్యేక మన్యం సీమ ఉద్యమాన్ని చేపడుతామన్నారు. ఈ సమావేశంలో జాతీయ ఆదివాసీ అఖిల పక్ష సంఘాల జేఏసీ కోఆర్డినేటర్ పొడుగు శ్రీనాథ్, చిమల వెంకటేశ్వర్లు, కన్వీనర్ వట్టం ఉపేందర్, సభ్యులు రమణాల లక్ష్మయ్య, వట్టం నారాయణ దొర, పాయం సత్యనారాయణ, డాక్టర్ చందా సంతోష్ కుమార్, వాసం రామకృాఎష్ణ, పొదెం కృాఎష్ణ ప్రసాద్, పొదెం రత్నం, కుంజ శ్రీను, ముక్తి రాజు, కొమురం బుచ్చయ్య, కొడెం వెంకటేశ్వర్లు, పట్టం కన్నయ్య, వజ్జ శ్రీ నరసింహా రావు, గొగ్గల ఆర్కే దొర, పులి శ్రీను, దబ్బ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బండారుపల్లి రామచంద్రరావుకు ఘనసత్కారం..

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రముఖ కవి బండారుపల్లి రామచంద్రరావుకు ఉమ్మడిసింగ్ చినహనుమంతరావు జయంతి సందర్భంగా హనుమంతరావు స్మారక పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో జరిగింది. లక్ష్మణరేఖ గోపాలకృష్ణ రచించిన భారత కీర్తిమూర్తులు పుస్తకావిష్కరణ ఈ సందర్భంగా నిర్వహించారు. పద్మశ్రీ ఆచార్యకొలకలూరి ఇనాక్, ఆచార్య శరత్‌జ్యోత్స్నారాణి,జీఎల్‌నరసింహారావు, డా.సీహెచ్ వెంకటాచారి అతిథులుగా హాజరయ్యారు. సీఎల్‌వీఆర్‌మూర్తి,పులివర్తికృష్ణమూర్తి,జే.రాధాకృష్ణ,సంపత్‌రావు లను ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని రఘుశ్రీ, కోకాభవాని, డా.లలితవాణిలు నిర్వహించారు.

## మీ అభిమానం భవిష్యత్తులో ఇలాగే ఉండాలి

★14 వ డివిజన్ కార్పొరేటర్ జెనిగె భారతమ్మ కొమరయ్య యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 27); మీ అందరి సహకారంతో నా మీద ఉన్న నమ్మకంతో నన్ను 14 డివిజన్ కార్పొరేటర్గా గెలిపించి అభివృద్ధి కార్యక్రమాలు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మంచినీరు పైపులైను అలాగే విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి అందరి కృషి ఎంతో ఉందని అన్నారు. భవిష్యత్తులో కూడా మీ సహకారం తనకు కావాలి అని జెనిగె భారతమ్మ కొమరయ్య అన్నారు. గత నాలుగు వసంతాలు పూర్తిచేసుకుని ఐదవ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా 14వ డివిజన్ ప్రజానీకానికి నాయకులకు కార్యకర్తలు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒక్క సంవత్సరం కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిద్దామని ఆమె అన్నారు.

## ఉద్యమనేత కోదండరామ్‌పై అక్కసు ఎందుకు

కప్పాటి పాండురంగారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 27): రాజకీయ జెఎసి చైర్మన్ గా టిఆర్ఎస్ అధ్యక్షుడికి సహచరుడుగా, సమ ఉజ్జీగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి సకలజనులను ఏకం చేసి తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్ళి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తనదైన ముద్ర వేశిన కోదండరామ్ పై తమ అక్కసును ప్రదర్శించించడం తెలంగాణ ఉద్యమ నేతలపై ఉన్న చులకన భావనను తెలియజేస్తుంది అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.కోదండరామ్‌ని తమ కోటా శాసనమండలి సభ్యునిగా ఆమోదిస్తూ రాష్ట్ర గవర్నర్ తమిళ సై తీసుకున్న నిర్ణయాన్ని పక్షపాత వైకరంటూ కేటీఆర్ నిందించడం ఉద్యమ నాయకులు, ఉద్యమకారుల పట్ల కెసిఆర్,కేటీఅర్ ఉన్న అక్కసును, దాసోజీ శ్రవణ కుమార్ పట్ల వున్న కపట ప్రేమను తెలియజేస్తుంది అన్నారు.టిఆర్ఎస్ పార్టీలో ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించినా దాసోజీకి అధికారం ఉన్న తొమ్మిది సంవత్సరాలు గుర్తుకు రాని ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఎందుకు గుర్తుకు వచ్చారని, అంతకుముందు ఎమ్మెల్సీగా ఎందుకు అవకాశం కల్పించలేక పోయారని అన్నారు.. ఉద్యమ ద్రోహులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన మీరు ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి వోట్లు పొందడానికి చేసిన డ్రామా అని ప్రజలకు తెలుసునని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యి అధికారంలోకి రాగానే మీ అవినీతి, అసమర్థత, దళారీ పాలనును ఎక్కడ ప్రశ్నిస్తారో అని ఉద్యమ కారులను ఇంటికి పంపే ప్రయత్నం చేసింది నిజము కాదా,పొమ్మనలేక పొగపెట్టిన మాదిరిగా ఉద్యమకారులను ఉద్యమద్రోహులతో కలసి అవమాన పరిచింది మీరుకారా, ఉద్యమ నాయకులకు కనీసగౌరవం లేని పనికిరాని పదవులు ఇచ్చి వారికి ఏదో చేసామని గొప్పలు చెప్పుకుంది మీరుకారా, తెలంగాణ ఉద్యమ సమయంలో చేసిన వాగ్దానలను మరిచి ఉద్యమ ద్రోహులతో కలసి రాష్ట్రాన్ని దివాలా తీయించి తెలంగాణ ప్రజలని, ధగా చేసింది మీరు కారా అని పాండురంగా రెడ్డి ప్రశ్నించారు.తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్‌కు సమవుజ్జీగా నిలబడే నాయకుడు తెలంగాణా సాధన కోసం మీతో కలిసి పోరాడిన ప్రొఫెసర్ కోదండరామ్‌ని మీరు గౌరవించలేకపోగా వారిపట్ల ద్వేషభావం కలిగి ఉండడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

## రాష్ట్ర హైకోర్టులో జాతీయ జెండాను ఎగురవేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర హైకోర్టులో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాథే పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఏగువేశారు. ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పోలీసులనుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో హైకోర్టు లర్నిడ్ అడ్వకేట్ జనరల్ ఏ. సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ. నర్సింహారెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వర్‌రావుతోపాటు లర్నిడ్ సీనియర్ అడ్వకేట్స్,లర్నిడ్ మెంబర్స్ బార్,రిజిస్ట్రీ ఆఫీషియల్స్,జ్యూడిషియల్ అకాడమీ డైరెక్టర్,తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ ఆథారిటీ మెంబర్ సెక్రెటరి,హైకోర్టు లీగల్ ఏయిడ్ కమిటీ కార్యదర్శి జ్యూడిషీయల్ ఆఫీసర్స్,హైకోర్టు అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.